ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ
అన్ని నియోజకవర్గాల్లో
విజ్ఞాన్ పత్రికకు
విలేఖరులు కావలెను
ఫోన్ నెం. 99517 75293

VIGNAN PATRIKA

APTEL/2024/89102

# విజ్ఞాన్ పత్రిక

తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)

సంపుటి : 02 సంచిక : 87 ఎడిటర్ : కలికి ఉదయ్ కుమార్ రెడ్డి బుధవారం 29 ఏప్రిల్ 2026 పేజీలు : 04 వెల : 02

## గుజరాత్ స్థానిక ఎన్నికల్లో భాజపా విజయం

అహ్మదాబాద్: గుజరాత్ స్థానిక ఎన్నికల్లో అధికార భాజపా తిరుగులేని ఆధిక్యం సాధించింది. మొత్తం 9,986 స్థానాల్లో 7,491 సీట్లు గెలుపొందింది. రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. కాంగ్రెస్ 1,740 సీట్లు కైవసం చేసుకోగా.. ఆమ్ ఆద్మీ పార్టీ 489 సీట్లను గెలుచుకుంది. ఏఐఎంఐఎం, స్వతంత్ర, ఇతర పార్టీలన్నీ కలిపి 266 స్థానాల్లో విజయం సాధించాయి. మొత్తం 15 మున్సిపల్ కార్పొరేషన్లనూ భాజపా గెలుచుకుంది. 34 జిల్లా పంచాయతీల్లో 33 చోట్ల విజయం సాధించింది. ఒక చోట ఆప్ గెలిచింది. రాష్ట్ర ప్రభుత్వ అద్భుత పని తీరుతోనే స్థానిక ఎన్నికల్లో ప్రజలు భాజపాకు అనుకూలంగా ఓటేసి గెలిపించారని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ



మరింత కష్టపడి పని చేసి గుజరాత్‌ను ప్రగతి పథంలో సరికొత్త శిఖరాలకు చేర్చుతుందని 'ఎక్స్'లో ఆయన పోస్టు చేశారు.

## మీ ఆశీస్సులుంటే... మహిళా రిజర్వేషన్లు తెస్తా

మహిళా రిజర్వేషన్ల అమలు కోసం తీసుకొచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లును కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, టీఎంసీ, డీఎంకే అడ్డుకున్నాయని ప్రధాని మోదీ విమర్శించారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలూ చేస్తానని హామీ ఇచ్చారు. తన సొంత నియోజకవర్గమైన వారణాసిలో మంగళవారం జరిగిన మహిళల సదస్సులో ఆయన మాట్లాడారు. 'వారణాసి పార్లమెంటు నియోజకవర్గానికి ప్రతినిధిగా, దేశానికి ప్రధానిగా.. లోక్‌సభ, శాసనసభల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు పరిచే గొప్ప లక్ష్యాన్ని సాధించేందుకు మీ అందరి ఆశీస్సులు కావాలి' అని ప్రధాని పేర్కొన్నారు. – ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్రల మధ్య రెండు అమృత్ భారత్ రైళ్లను ప్రధాని మంగళవారం ప్రారంభించారు.






## మలి యుద్ధం నేడే

**పశ్చిమబెంగాల్ రెండో దశ పోలింగ్‌కు సర్వం సిద్ధం**
**నేతల తలరాతల్ని నిర్ణయించనున్న 3 కోట్ల మంది ఓటర్లు**
**బరిలో మమతా బెనర్జీ, సువేందు అధికారి**
**రెండోదశలో 142 స్థానాలకు పోలింగ్**
**142 స్థానాల్లో పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి**
**ఓటరు చేతిలో 1,448 మంది అభ్యర్థుల భవితవ్యం**
**మే 4న తుది ఫలితాలు**
**మోహరించిన కేంద్రబలగాలు**

రెండో విడతలో భాగంగా మొత్తం 3.21 కోట్ల మంది ఓటర్లు పశ్చిమబెంగాల్‌లో బుధవారం రెండోదశ పోలింగ్ జరగనున్నది. ఏడు జిల్లాల పరిధిలోని 142 నియోజకవర్గాల్లో ఉన్న సుమారు 3.21 కోట్ల మంది ఓటర్లు 1,448 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్ణయించనున్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు మే 4న జరుగుతుంది. మొదటి దశ పోలింగ్‌లో 90 శాతానికి పైగా ఓటింగ్ నమోదై రికార్డు సృష్టించింది.




## మానవత్వం సమాధి!

- ★ చనిపోయిన సోదరి ఖాతాలోని డబ్బు కోసం సోదరుడి పోరాటం
- ★ ఆమె చనిపోయినట్టు ఆధారం చూపాలన్న బ్యాంక్ అధికారులు
- ★ ఏకంగా సమాధిని తవ్వి అస్థిపంజరాన్ని తెచ్చిన ఒడిశా వ్యక్తి
- ★ మరణించిన సోదరినే తీసుకు రావాలన్నారు

భువనేశ్వర్, ఏప్రిల్ 28: సోదరి మరణించినట్టు ఆధారాలు తెమ్మని కోరిన బ్యాంక్ అధికారుల వద్దకు ఒక నిరక్షరాస్య గిరిజనుడు ఏకంగా ఆమె అస్థిపంజరాన్నే బ్యాంకుకు తెచ్చి వారిని హడలెత్తించిన ఘటన సోమవారం ఒడిశాలోని కంజర్ జిల్లాలో చోటుచేసుకుంది. అయితే ఇది బ్యాంక్ అధికారుల వేధింపుల కారణంగా జరిగిందా? లేదా గిరిజనుడి అమాయకత్వం కారణంగా చోటుచేసుకుందా అన్న విషయం అధికారులు పరిశీలిస్తున్నారు.






**పెరిగిన ఇంధన ధరలతో భారత విమానయాన సంస్థల గగ్గోలు..!**
**ప్రభుత్వం చొరవ తీసుకోకుంటే సేవల నిలిపివేతే**
**నిర్వహణ ఖర్చులో 50-60 శాతానికి చేరిన ఇంధన వాటా**
**ఏటీఎ?ఫపై 11% ఎక్సైజ్ సుంకం తాత్కాలికంగా ఎత్తేయాలి**
**రాష్ట్రాలు వసూలు చేస్తున్న వ్యాట్‌ను కూడా తగ్గించాలి**
**విమానయాన శాఖకు ఫెడరేషన్ ఆఫ్ ఎయిర్‌లైన్స్ లేఖ**
**పౌర విమానయాన శాఖకు ఫెడరేషన్ ఆఫ్ ఎయిర్‌లైన్స్ లేఖ**

విమాన ఇంధనం.. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్(ఏటీఎఫ్) ధరలు పెరగడంపై భారతీయ విమానయాన సంస్థలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. ఏటీఎఫ్ ధరలు ఇలానే కొనసాగితే విమానాలను నడపలేమని ప్రభుత్వానికి మూకుమ్మడిగా లేఖ రాశాయి. ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకోకపోతే నష్టాలను భరించలేమని, విమాన సేవలను తాత్కాలికంగా లేదా పూర్తిగా నిలిపివేయడం తప్ప తమకు మరో మార్గం లేదని పేర్కొన్నాయి. ఈ మేరకు ఎయిరిండియా, ఇండిగో, స్పైస్ జెట్ సంస్థలతో ఏర్పాటైన ది ఫెడరేషన్ ఆఫ్ ఎయిర్‌లైన్స్(ఎ?ఫఐఏ) పౌర విమానయాన శాఖ కార్యదర్శికి ఇటీవల లేఖ రాసింది. గత నెలలో ప్రభుత్వం దేశీయ అవసరాలకు వాడే ఏటీఎఫ్ ధరను లీటరుకు రూ. 15 చొప్పున, అంతర్జాతీయ అవసరాలకు వాడే ఏటీఎఫ్ ధరను లీటరుకు రూ. 73 మేర పెంచింది.

## మా లెక్కలు వేరు

**ఒకటికి నాలుగు రెట్ల ప్రతీకారం అమెరికా అధ్యక్షుడికి ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్**
**చమురు పైప్‌లైన్లను పేల్చేస్తామని ట్రంప్ బెదిరింపులు**
**రష్యాలో ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చీ**
**సెనెట్‌లోనూ భంగపాటేనా ?**
**అత్యవసరాలపై ఇరాన్ దృష్టి**
**తిరిగి సాధారణస్థితిలోకి జనజీవనం**
**పశ్చిమాసియాలో శాంతి కోసం కృషి చేస్తా : రష్యా అధ్యక్షుడు పుతిన్**
**దౌత్యంపై ట్రంప్‌నకు ఆసక్తి ఉందా ?**
**రష్యాలో ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చీ**
**అమెరికాతో జరిగిన చర్చల వివరాలు తెలిపేందుకు పుతిన్‌తో భేటీ**



# మన గడపలోకి గూగులమ్మ

విశాఖ గూగుల్ క్లౌడ్ ఏఐ హబ్ దేశానికి గ్రోత్ ఇంజన్ కానుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. "ప్రపంచం కొత్త అంశం తెలుసుకోవాలనుకుంటే, గూగుల్‌ను వెతుకుతుంది. కానీ, గూగుల్ తన డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు విశాఖను వెతుక్కుంటూ వచ్చింది." అని సీఎం వ్యాఖ్యానించారు. అదానీ, భారతీటెల్, గూగుల్ కలిస్తే సెప్టెంబరు 28, 2028 నాటికే డేటా సెంటర్ పూర్తవుతుందన్న నమ్మకం తనకుందని చంద్రబాబు అన్నారు. విశాఖ తుర్లవాడలో గూగుల్ డేటా సెంటర్‌కు కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, శ్రీనివాస వర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, కింజరాపు రామ్మోహననాయుడు, గూగుల్ గ్లోబల్ ఇన్‌ఫ్రా క్లౌడ్ వైస్ ప్రెసిడెంట్ బికాస్ కొలే, ఐటీ శాఖమంత్రి లోకేశ్‌తో కలిసి చంద్రబాబు మంగళవారం భూమిపూజ చేశారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటులో ప్రధాని మోదీ సంపూర్ణ సహకారం అందించారని, ఇప్పుడే ఈ వేదిక నుంచే ఆయనను సెంటరు ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తున్నానని సీఎం అన్నారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల్లోపు పోలవరం పూర్తవుతుందని, ఆ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి మోదీని ఆహ్వానిస్తానని తెలిపారు. 60 రోజుల్లో అనకాపల్లికి గోదావరి జలాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

**పాలనలో గూగుల్ సాయం తీసుకుంటాం :** "గూగుల్ డేటా సెంటర్ శంకుస్థాపనతో రాష్ట్రంలో టెక్నాలజీ రంగంలో కొత్త శకానికి శ్రీకారం చుట్టాం. రాష్ట్ర చరిత్రలో 2026 ఏప్రిల్ 28 సువర్ణాక్షరాలతో నిలిచిపోతుంది. 2025 సెప్టెంబరులో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటూ గూగుల్‌ను మంత్రి లోకేశ్ కోరారు. ఆ వెంటనే గూగుల్ సమ్మతిని తెలిపింది. ఈ సమాచారాన్ని ప్రధాని నరేంద్రమోదీకి చెప్పిన వెంటనే, ఆయన తన సహకారం అందించడానికి ముందుకొచ్చారు. గూగుల్ ఇండియాకు వస్తానంటే, కావాల్సినంత సహకారాన్ని అందిద్దామని మోదీ హామీఇచ్చారు. ఈమేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గూగుల్ డేటా సెంటర్‌కు అవసరమైన మార్గదర్శకాలన్నింటినీ సరళతరం చేశారు. లోకేశ్ తొలిసారి గూగుల్‌ను సందర్శించినప్పుడు విశాఖకు గూగుల్ వస్తుందని ఎవరూ ఊహించలేదు. కానీ, గత ఏడాది సెప్టెంబరులో సంప్రదింపులు మొదలు పెట్టిన ఎనిమిది నెలల్లోనే ఏకంగా డేటా సెంటర్‌కు శంకుస్థాపన జరిగింది. కార్యదక్షత, వేగాన్ని చూశాక, నాకు లోకేశ్‌పై విశ్వాసం కలిగింది. రాష్ట్రంలో 90 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ అందుబాటులో ఉంది. ఎనర్జీ, వైద్యం, భూగర్భ జలాలు, సాగునీటి వినియోగంపై గూగుల్ సహకారాన్ని కోరుతున్నాం." అని సీఎం అన్నారు.

**ఏఐకి దీటుగా లోకేశ్ నిలుస్తారు :** "సీఎంవోలోని నలుగురు కార్యదర్శులతోపాటు కొత్తగా ఏఐ అసిస్టెంట్‌ను నియమిస్తాం. అయితే, ఆ ఏఐ సేవకునికి దీటుగా మంత్రి లోకేశ్ పని చేస్తారన్న నమ్మకం నాకుంది. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్‌కు గూగుల్ క్లౌడ్ సహకారం తీసుకుంటాం. గూగుల్ రావడంతో విశాఖలో సాంకేతికవిద్య అభ్యసించిన వారికి స్థానికంగానే ఉద్యోగాలు లభించనున్నాయి. ఈ ఏడాది జూన్ ఒకటో తేదీన విశాఖ రైల్వేజోన్‌కు నోటిఫికేషన్ వస్తుంది." అని చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సులేట్ జనరల్ లారా విలియమ్స్, భారతీ ఎంటర్‌ప్రైజెస్ వైస్ చైర్మన్ రాకేశ్ భారతీ మిత్తల్, రాష్ట్ర మంత్రులు గుమ్మడి సంధ్యారాణి, వంగలపూడి అనిత తదితరులు పాల్గొన్నారు.

# మలి యుద్ధం నేడే

**మోహరించిన కేంద్రబలగాలు :** ఈ మేరకు ఎన్నికల సంఘం(ఈసీ) విస్తృతమైన భద్రతా ఏర్పాట్లను చేపట్టింది. ఏడు జిల్లాల్లో కలిపి 2,321 కంపెనీల కేంద్ర బలగాలను మోహరించి ంది. కోల్‌కతాలో బలగాల మోహరింపు అధికంగా ఉంది. ఇక్కడ 273 కంపెనీల బలగాలు మోహరించాయి. మొత్తం 142 మంది సాధారణ పరిశీలకులు, 95 మంది పోలీసు పరిశీలకులు, 100 మంది వ్యయ పరిశీలకులను నియమించారు.

ఓటర్ల పరంగా చూస్తే రెండో విడతలో భాగంగా మొత్తం 3.21 కోట్ల మంది ఓటర్లలో.. 1.64 కోట్ల మంది పురుషులు, 1.57 కోట్ల మంది స్త్రీలు, 792 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. భౌగోళిక విస్తీర్ణం పరంగా ఎన్నికలకు వెళ్తున్న నియోజకవర్గాల్లో అత్యంత చిన్నది కోల్‌కతాలోని జోరాసంకో కాగా, అత్యంత పెద్దది నదియాలోని కళ్యాణి. ఓటర్ల సంఖ్య పరంగా అత్యంత చిన్న నియోజకవర్గం భాట్‌పారా (1,17,195 మంది ఓటర్లు) కాగా, అత్యంత పెద్దది చుంచురా (2,75,715 మంది ఓటర్లు). రెండవ దశలో ఎన్నికలకు వెళ్తున్న 142 స్థానాలు ఏడు జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి. ఇందులో ఉత్తర 24 పరగణాలు (33 స్థానాలు), దక్షిణ 24 పరగణాలు (31), నదియా (17), హౌరా (16) కోల్‌కతా (11), హుగ్లీ (18), పుర్బా బర్ధమాన్ (16)లు ఉన్నాయి.

# పెట్టుబడికి 'ఫ్యూచర్'

ఇక్కడే అతిపెద్ద బస్ టెర్మినల్ రాబోతోంది. అభివృద్ధిలో మనం స్ఫూర్తిగా తీసుకుంటున్న నగరాలతో పోటీగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయబోతున్నాం. 160 కి.మీ. ఔటర్ రింగ్‌రోడ్డు దేశంలో ఏ నగరానికీ లేదు. అదేస్థాయిలో రీజినల్ రింగ్‌రోడ్డును అందుబాటులోకి తేనున్నాం. కొంతమంది ప్రజాప్రతినిధులు తమ గ్రామాలను కూడా ఫ్యూచర్‌సిటీలో కలపాలని కోరుతున్నారు. తీర్మానం పంపితే అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటాం. స్థానిక సంస్థల నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధుల సహకారంతోనే ఫ్యూచర్‌సిటీ అభివృద్ధి చెందుతుంది. ఫ్యూచర్ సిటీ కార్యాలయంలో కూర్చొని ఒప్పందాలు చేసుకోవాలి. జూన్ 2లోపే ఆ కార్యక్రమం కూడా పూర్తవుతుంది. శంషాబాద్, ఔటర్ రింగ్‌రోడ్డు, హైటెక్ సిటీలను నాడు అవహేళన చేశారు. ఊహాచిత్రంగా భావించి, అనుమానించారు. అదేవిధంగా నేడు కొంత మంది ఫ్యూచర్ లేని సీఎం ఫ్యూచర్ సిటీ కడతాడట అని విమర్శిస్తున్నారు. మీరు ఏడ్చుకుంటూ ఉండండి. నేను చేయాల్సింది చేసుకుంటూ పోతుంటా. మీ ఏడుపు నాకు శంకరాభరణంలోని సంగీతం విన్నట్లు ఉంటుంది. వారిది అసురజాతి. వాళ్లు పోయినా నష్టం లేదు. మీరు ఎన్ని కుట్రలు చేసినా.. రైతులను ఎంత రెచ్చగొట్టినా అభివృద్ధి విషయంలో వెనక్కి తగ్గం. లీగల్ చిక్కులకు అవకాశం లేకుండా పక్కాగా నోటిఫికేషన్లు ఇచ్చి, రైతులను ఒప్పించి, మెప్పిస్తాం. వారికి నచ్చిన విధంగా ఆర్థిక సహాయం అందించిన తర్వాతే ముందుకెళ్తాం. అభివృద్ధి పనుల కోసం ఈ రోజు కాకపోయినా రేపైనా భూసేకరణ తప్పదు. ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారాన్ని తీసుకుని వేరేచోట పెట్టుబడి పెట్టుకోండి. మీ పిల్లల భవిష్యత్తుకు, ఉద్యోగ అవకాశాలకు సహకరించండి.

# మా లెక్కలు వేరు

రెండో విడత శాంతి చర్చల వేళ వర్రోజుల్లో ఒప్పందం కుదుర్చుకోవాలని, లేకపోతే చమురు పైప్‌లైన్లను పేల్చేస్తాని ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. దీనిపై ఇరాన్ తీవ్రంగా స్పందించింది. దేశ మౌలిక సదుపాయాలకు నష్టం కలిగించే ఏ విషయానికైనా మద్దతు ఇచ్చే దేశాలపై నాలుగు రెట్లు ప్రతీకారం తీర్చుకుం టామని ఇరాన్ ఉపాధ్యక్షుడు ఇస్మాయిల్ సగ్‌హబ్ ఇస్ఫహానీ తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.'ఇరాన్ మౌలిక సదుపాయాలపై ఏ దాడి జరిగినా దానికి ప్రతిస్పందనగా తీవ్రమైన చర్యలు తీసుకుంటాం. దిగ్బంధం ఫలితంగా చమురు క్షేత్రాలతో పాటు మా దేశ మౌలిక సదుపాయాల్లో దేనికైనా నష్టం జరిగితే సహించం. అందుకు మద్దతు ఇచ్చే దేశాల్లోని అదే మౌలిక సదు పాయాలకు నాలుగు రెట్ల నష్టం కలిగిస్తామని మేం హామీ ఇస్తున్నాం. మా లెక్కలు వేరు. ఒక చమురు బావి అంటే నాలుగు చములు బావులు' అని ఇస్మాయిల్ సగ్‌హబ్ తెలిపారు. పాకిస్తాన్ తమకు మంచి మిత్ర దేశమేనని కానీ చర్చలకు సరైన మధ్యవర్తి కాదని రెజాయి అన్నారు. మధ్యవర్తిత్వానికి అవసరమైన విశ్వసనీయత పాక్?కు లేదని పేర్కొన్నారు. పాక్, అమెరికా ప్రయోజనాలకు అనుగుణంగా ప్రవర్తిస్తుందని, కానీ ఆ దేశ వైఖరిని సవాలు చేయడాన్ని అసలు సహించదని అన్నారు. లెబనాన్ విషయంలోనూ అమెరికా అంగీకరించలేని విధంగా డిమాండ్లను తెరపైకి తీసుకొచ్చిందని, ఆ సమయంలో పాక్ నేతలు ఎవరూ అడ్డు చెప్పలేదని గుర్తు చేశారు. మధ్యవర్తులు నిష్పక్షపాతంగా ఉండాలే కానీ, ఒకరివైపు ఉండటం కరెక్ట్ కాదని తెలిపారు. చర్చల విషయంలో ఇప్పటివరకు పాక్ నేతలు చేసిన చర్యలు చూస్తే వారు నిష్పక్షపాతంగా వ్యవహరించగలరా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. తాజా సమాచారం ప్రకారం ట్రంప్‌ను కేవలం 33 శాతం మంది మాత్రమే సమర్థిస్తున్నారు. ఆయన రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రేటింగ్ ఇంత దారుణంగా పడిపోవడం ఇదే మొదటిసారి. ఇరాన్ యుద్ధం, వలసదారులపై ఉక్కుపాదం, ద్రవ్యోల్బణం సహా పలు సమస్యల విషయంలో ట్రంప్ వ్యవహార శైలిపై అమెరికన్లలో నెలకొన్న భయాందోళనల కారణంగా ఆయన రేటింగ్ పడిపోతోంది. 62 శాతం మంది అమెరికన్లు ట్రంప్ పనితీరుపై అసమ్మతి వ్యక్తం చేశారు. ఈ పరిణామం మధ్యంతర ఎన్నికలపై తప్పనిసరిగా ప్రభావం చూపుతుందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ప్రతినిధిసభతో పాటు సెనెట్‌లో కూడా రిపబ్లికన్లు మెజారిటీ కోల్పోవచ్చునని తాజా పోల్స్ చెబుతు న్నాయి. కొన్ని నెలల క్రితం వరకూ అసాధ్యంగా కన్పించిన పరిస్థితి ఇది. ప్రస్తుతం 40 స్థానాల ఫలితాలపై ఎటూ చెప్పలేని పరిస్థితి నెలకొంది. ప్రతినిధిసభపై పట్టు సాధించడానికి డెమొక్రాట్లకు కేవలం మూడు స్థానాలు అదనంగా లభిస్తే సరిపోతుంది. ఇక సెనెట్ విషయానికి వస్తే ఒకప్పుడు రిపబ్లికన్లకు కంచుకోటలుగా ఉన్న లోవా, ఓహియో, టెక్సాస్ వంటి రాష్ట్రాలలో ఇప్పుడు అనూహ్యంగా తీవ్ర పోటీ నెలకొని ఉంది. చారిత్రకంగా చూస్తే అమెరికాలో అధికారంలో ఉన్న పార్టీ మధ్యంతర ఎన్నికలలో సగటున 22 స్థానాలను కోల్పోతోంది.

# విమానాలు నడపలేం

పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో కిలో లీటర్ ఏటీఎఫ్ ధర ఇటీవల రూ.2లక్షలు దాటిందని ఎఫ్ఐఏ తన లేఖలో పేర్కొంది. విమానాల నిర్వహణ ఖర్చులో 40్న వాటా ఇంధనానిదేనని, ఇటీవల పెరిగిన ధరలతో ఆ వాటా 55 నుంచి 60 శాతానికి చేరిందని ఎఫ్ఐఏ ఆందోళన వ్యక్తం చేసింది. ముఖ్యంగా అంతర్జాతీయ మార్గాల్లో ఈ ప్రభావం తీవ్రంగా ఉ ందని వాపోయింది. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని ఇంధన ధరలను స్థిరీకరించాలని కోరింది డీజిల్, పెట్రోల్ ధరల నియంత్రణకు ఉన్నట్టు ఏటీఎఫ్ ధరల నియంత్రణకు కూడా ఓ వ్యవస్థ ఉండాలని అభిప్రాయపడింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరిగినప్పుడు దేశంలో ఏటీఎఫ్ ధరలు విపరీతంగా పెరిగిపోకుండా చూసేందుకు గతంలో మాదిరి క్రాక్ బ్యాండ్ వ్యవస్థను తిరిగి అమలు చేయాలని ఎఫ్ఐఏ విన్నవించింది. అదేవిధంగా ఏటీఎ?ఫపై ఉన్న 11% ఎక్సైజ్ సుంకాన్ని తాత్కాలికంగా ఎత్తివేయాలని, రాష్ట్ర స్థాయిలో ఏటీఎ?ఫపై ఉన్న వ్యాట్‌ను కూడా తగ్గించాలని కోరింది. ఎఫ్ఐఏ ప్రకారం.. తమిళనాడులో ఏటీఎ?ఫపై దేశంలోనే అత్యధికంగా 29్న, ఆ తర్వాత ఢిల్లీలో 25్న వ్యాట్ వసూలు చేస్తున్నారు. ముంబై, బెంగళూరు, హైదరాబాద్, కోల్‌కతాల్లో 16 నుంచి 20 శాతం వరకు వ్యాట్ వసూలు చేస్తున్నారు. ఇంధనంపై ప్రభుత్వం పెద్ద మొత్తంలో వసూలు చేస్తోన్న పన్నుల వల్ల భారతీయ విమానయాన సంస్థలు అంతర్జాతీయ సర్వీసుల విషయంలో ప్రపంచంతో పోటీ పడలేకపోతున్నాయని ఎఫ్ఐఏ ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతమున్న ధరలను పరిగణనలోకి తీసుకుంటే కొన్ని మార్గాల్లో విమానాలను నడపడం సంస్థలకు ఆర్థికంగా భారమని కూడా వెల్లడించింది. కాగా, భారతీయ రిఫైనరీలు చేసే ఉత్పత్తిలో ఏటీఎఫ్ వాటా కేవలం 4్న మాత్రమేనని ఎఫ్ఐఏ తన లేఖలో పేర్కొంది. మొత్తం ఉత్పత్తిలో 30్న ఏటీఎ?ఫను దేశీయ విమానయాన సంస్థలు వినియోగిస్తున్నాయని పేర్కొంది.

# మానవత్వం సమాధి..!

పటానా బ్లాక్‌లోని మలిపోషి ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ స్పాన్సర్ చేస్తున్న గ్రామీణ బ్యాంక్‌లోకి డయానాలి గ్రామానికి చెందిన జీతు ముండా (50) అనే వ్యక్తి చేతిలో ఒక మూటతో ప్రవేశించాడు. ఈ బ్యాంక్‌లో రూ. 20 వేలు దాచుకున్న నా సోదరి కిర్లాముండా (56) మార్చిలో మరణించింది. ఆ డబ్బు నాకివ్వమంటే ఆమె మరణించినట్టు ఆధారాలు తెమ్మన్నారు కదా? ఇదిగో అంటూ మూట విప్పి అందులోని అస్థిపంజరాన్ని బయటకు తీసి చూపించాడు. దానిని చూసిన బ్యాంకు సిబ్బంది హాహాకారాలు చేసి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు బ్యాంకుకు చేరుకుని విషయమేమిటో ఆరా తీశారు. అతని సోదరి మరణించినట్టు డెత్ సర్టిఫికెట్ తెమ్మన్నావే తప్ప అస్థిపంజరం కాదని బ్యాంక్ అధికారులు లబోదిబోమన్నారు.

నిరక్షరాస్యత, అజ్ఞానం కారణంగానే జీతు ముండా ఈ విధంగా వ్యవహరించినట్టు గుర్తించిన పోలీసులు అతడిని గ్రామానికి తీసుకువెళ్లి శ్మశానం నుంచి తవ్వితీసిన అతని అక్క అస్థిపంజరాన్ని దగ్గరుండి పూడ్పించారు. అతని సోదరి ఖాతాలోని రూ. 20 వేలు అతడికి చట్టబద్ధంగా అందేలా తగిన సహకారం అందిస్తామని హామీనిచ్చారు.

**కేవలం డాక్యుమెంట్లే అడిగాం :** తాజా ఘటనపై ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధికారులు వివరణ ఇచ్చారు. తాము నిబంధనల ప్రకారం అతడిని కేవలం సోదరి డెత్ సర్టిఫికెట్, ఇతర డాక్యుమెంట్లు మాత్రమే కోరామని తెలిపారు. అయితే హఠాత్తుగా సోమవారం తన సోదరి అస్థిపంజరంతో బ్యాంకుకు రావడం తమను షాక్‌కు గురిచేసిందన్నారు. జీతు ముండా నిరక్షరాస్యత, అమాయకత్వం, నిబంధనలు సరిగ్గా అర్థం చేసుకోకపోవడం వల్లే ఇదంతా జరిగిందని భావిస్తున్నామన్నారు.

**మరణించిన సోదరినే తీసుకు రావాలన్నారు :** అంతకుముందు బాధితుడు మాట్లాడుతూ 'నేను చాలాసార్లు బ్యాంక్‌కు వచ్చాను. ఆ ఖాతా ఎవరిపేరు మీద ఉందో వారినే తీసుకురమ్మని బ్యాంక్ సిబ్బంది నాతో చెప్పారు. ఆమె మరణించిందని, నేను ఎంత మొత్తుకున్నా వినలేదు. ఆమెను తీసుకువస్తేనే డబ్బు ఇస్తాం అని మొండిగా అన్నారే తప్ప నా మాట పట్టించుకో లేదు. దీంతో వేరే గత్యంతరం లేక శ్మశానానికి వెళ్లి పూడ్చిపెట్టిన నా సోదని శవాన్ని బయటకు తీసి ఆమె అస్థిపంజరాన్ని మూటలో పెట్టుకుని వచ్చా. ఇంతకన్నా నేనేం చేయగలను చెప్పండి' అంటూ బాధితుడు మీడియా వద్ద వాపోయాడు.

# 9400 ఖాతాలను నిషేధించాం

**డిజిటల్ అరెస్టులపై సుప్రీంకోర్టులో వాట్సాప్ డాక్యుమెంట్ వెల్లడి**

స్వతంత్ర దర్యాప్తులు నిర్వహించిన అనంతరం డిజిటల్ అరెస్టులు, లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అమలు నకిలీ అధికారులతో సంబంధముందని గుర్తించిన 9400 ఖాతాలను నిషేధించినట్టు వాట్సాప్, హోం శాఖకు తెలియచేసినట్టు సుప్రీంకోర్టులో నమోదు చేసిన పత్రాలు పేర్కొన్నాయి. 'సీడ్' (వ్యక్తిగత స్కామర్లు) పై దృష్టి కేంద్రీకరించి, మూసివేయడం కంటే మొత్తంగా ఈ కుంభకోణాలకు పాల్పడుతున్నవారి నెట్‌వర్క్‌ను కూల్చివేయడంపై దృష్టి సారించినట్లు వాట్సాప్ తెలిపింది. ప్రధానంగా కంబోడియాలోనే వీరు చురుకుగా వున్నారని పేర్కొంది. దర్యాప్తు సంస్థలు, కేంద్ర ప్రభుత్వం పంపే హెచ్చరికల సంకేతాలను వేటికవి విడివిడిగా లేదా ఒక్కసారిగా వచ్చే నివేదికలుగా వ్యవహరించకుండా మొత్తంగా క్రిమినల్ నెట్‌వర్క్‌ను గుర్తించి, విచ్ఛిన్నం చేసేందుకు 'సీడ్'(మూలం)గా గుర్తించామని వాట్సాప్ డాక్యుమెంట్ పేర్కొంది. వాట్సాప్, హోం శాఖల మధ్య జరిగిన కమ్యూనికేషన్‌ను, ఇండియన్ సైబర్ నేరాల సమన్వయ కేంద్రం (14సి) తరపున హోం శాఖ దాఖలు చేసిన స్టేటస్ నివేదికకు జతపరిచారు. కేంద్ర హోం శాఖ తరపున సుప్రీంలో అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి వాదనలు వినిపించారు. మార్చిలో ప్రత్యేక కార్యదర్శి (అంతర్గత భద్రత) నేతృత్వంలో అంతర్ విభాగాల కమిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో అనేక చర్యలపై చర్చ జరిగినట్లు ఆ నివేదిక పేర్కొంది. వాట్సాప్‌తో పాటూ ఎయిర్‌టెల్,



వొడాఫోన్-ఐడియా, రిలయన్స్ జియో, బిఎస్ఎన్ఎస్ వంటి ప్రధాన టెలికం సర్వీస్ ప్రొవైడర్లను కూడా ఆహ్వానించారు. సిమ్ బైండింగ్ అంటే భౌతికంగా సిమ్ కార్డుతో ఖాతాను ముడిపెట్టడంపై పనిచేస్తున్నట్టు వాట్సాప్ తెలిపింది. అలాగే సమాచార సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన నిబంధనలను పాటించనున్నట్లు తెలిపింది. డిజిటల్ అరెస్టు కుంభకోణాల్లో ఉపయోగించిన ఫోన్లను గుర్తించి, వాటి ఐడిలను బ్లాక్ చేయడానికి అవసరమైన యంత్రాంగాలను ప్రవేశపెట్టాలని హోం శాఖ, ఇతర పక్షాలు అంగీకరించాయి. లా ఎన్‌ఫోర్స్‌మెంట్ నకిలీ అధికారులను, అలాగే అధికారిక లోగోలను, సమాచారాన్ని దుర్వినియోగం చేయడాన్ని గుర్తించేందుకు కృత్రిమ మేథస్సును, మెషిన్ లెర్నింగ్ ఆధారిత వ్యవస్థలను బలోపేతం చేయాలని అందుకోసం చర్యలు తీసుకుంటున్నట్టు వాట్సాప్ తెలిపింది.

# పెట్రోల్, డీజిల్ వాహనాలకు భవిష్యత్తు లేదు

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



న్యూఢిల్లీ, ఏప్రిల్ 28: పెట్రోల్, డీజిల్ లాంటి శిలాజ ఇంధనాలతో నడిచే వాహనాలకు దీర్ఘకాలంలో భవిష్యత్తు ఉండదని కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ మంగళవారం పేర్కొన్నారు. బస్‌వరల్డ్ ఇండియా కాంక్లేవ్ 2025లో ప్రత్యామ్నాయ ఇంధనాల ఆవశ్యకతను ఆయన నొక్కి చెబుతూ ఈ మేరకు స్వచ్ఛమైన ఇంధనాల వైపు పరివర్తన చెందేలా కృషి చేయాలని వాహన పరిశ్రమకు విజ్ఞప్తి చేశారు. దీని కారణంగా ప్రజా రవాణా వ్యవస్థ కూడా మెరుగవుతుందని అన్నారు. 'పెట్రోల్, డీజిల్ వాహనాలకు భవిష్యత్తు లేదు' అని ఉద్ఘాటించిన ఆయన సీఎన్‌జీ, ఎల్ఎన్‌జీ, బయోఫ్యూయల్స్, విద్యుత్ పవర్‌ట్రైన్ల వంటి స్వచ్ఛమైన ఇంధనాల వైపు పరివర్తన చెందాలన్నారు. ప్రస్తుతం విస్తృతంగా వినియోగిస్తున్న డీజిల్, పెట్రోల్ దిగమతులకు సంబంధించి భవిష్యత్‌లో సమస్యలు ఎదురుకానున్నాయన్నారు.

# అనిల్ అంబానీకి బిగుస్తోన్న ఉచ్చు

బ్యాంక్‌లకు వేల కోట్లకు మోసం చేసిన కేసులో రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్) కేసులో అనిల్ అంబానీకి చెందిన మరిన్ని ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అటాచ్ చేసింది. తాజాగా రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూప్ (ఆర్ఏఏజీ)పై ఇడి కొరడా ఝుళిపించింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా మంగళవారం రూ.3,034.90 కోట్ల విలువైన ఆస్తులను తాత్కాలికంగా జప్తు చేసింది. దీనితో ఈ గ్రూపునకు సంబంధించి ఇప్పటివరకు అటాచ్ చేసిన మొత్తం ఆస్తుల విలువ ఏకంగా రూ.19,344 కోట్లకు చేరుకుంది. అనిల్ అంబానీ కంపెనీలు దాదాపు రూ.73వేల కోట్ల మేర బ్యాంక్‌లను మోసం చేశాయనేది సీబీఐ అంచనా. తాజా జప్తులో భాగంగా ముంబయిలోని అత్యంత ఖరీదైన ఉషా కిరణ్ బిల్డింగ్‌లోని విలాసవంతమైన ఫ్లాట్, పూణె సమీపంలోని ఖండాలాలో ఉన్న భారీ ఫామ్‌హౌస్‌తో పాటు అహ్మదాబాద్‌లోని సానంద్‌లో ఉన్న భూములను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు అంబానీ కుటుంబ సభ్యుల ప్రయివేటు ట్రస్ట్ అయిన రైజ్-ఇ' ఆధ్వర్యంలోని రూ.7.71 కోట్ల విలువైన రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ షేర్లను కూడా అటాచ్ చేసినట్టు ఈడీ వర్గాలు వెల్లడించాయి. జప్తు చేసిన ఆస్తులలో కొన్ని అనిల్ అంబానీ తల్లి కోకిలాబెన్ అంబానీ పేరిట ఉన్నట్టు అధికారులు తెలిపారు.

# ఏపిఎంఆర్ పియస్ రాష్ట్ర కార్యదర్శి భూదాల ప్రేమదాస్ మరణం బాధాకరం

**-టిడిపి రాష్ట్ర కార్యనిర్వాణ కార్యదర్శి జన్ని రమణయ్య**



**బాబు ఏసిపోగు విజ్ఞాన దినపత్రిక రిపోర్టర్ ఆత్మకూరు నియోజకవర్గంఆర్ సి ఇంచార్జి** వింజమూరు మండలం నందిగుంట గ్రామానికి చెందిన బూదాల ప్రేమదాస్ (ఏపిఎంఆర్ పియస్ రాష్ట్ర కార్యదర్శి ) అనారోగ్యం తో చనిపోవడం జరిగింది. అయన భౌతిక కాయని సందర్శించి, ఆయనకు ఘనంగా నివాళలు అర్పించిచిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాణ కార్యదర్శి జన్ని రమణయ్య గారు మరియు ఏపిఎంఆర్ పియస్ రాష్ట్ర అధ్యక్షులు ఏసిపోగు బాబు మాదిగ,మరియు ఏపిఎంఆర్ పియస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు కావలి నియోజకవర్గం ౦ష సెల్ అధ్యక్షులు దేవలూరు దేవకుమార్, ఏపిఎంఆర్ పియస్ జిల్లా గౌరవ సలహాదారులు మరియు నెల్లూరు రూరల్ ఇంచార్జి గుంటి కృష్ణయ్య గారు, డప్పు చెప్పు కళాకారుల సంఘము జిల్లా అధ్యక్షులు తాటిపర్తి మణి మరియు ఏపిఎంఆర్ పియస్ సీనియర్ నాయుకులు ముదివర్తి సుబ్బయ్య,పాల్గొని నివాళలు అర్పించారు. టీడీపీ రాష్ట్ర నాయుకులు జన్ని రమణయ్య మాట్లాడుతూ మాదిగ జాతి ఉ ద్యమాలలో ప్రధమ శ్రేణి నాయకత్వం వహించి మాదిగలను చైతన్యం చేయిటలో ఆరోజుల్లో ప్రధాన భూమిక పొంచించారని, ఆనాడు ౦ష వర్గీకరణ సాధనలో కీలక పాత్ర పోచించారని తెలిపారు. ఈనాడు మాదిగలకు లభించిన ఫలాలలో అయన పాత్ర ఉందని తెలిపారు.. ప్రేమదాస్ ఆత్మకు శాంతి చేకూరాలని, అయన కుటుంబానికి భగవంతుడు అన్ని విధాలా ఆడుకోవాలని వేడుకుంటున్నాన్నామని తెలిపారు. అయన కుటుంబాన్ని మరింత ఆదుకొని ప్రభుత్వం తరుపున సహాయం సహకారములు అందించాలని స్థానిక ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ కుమార్ గారికి ఫోన్ ద్వారా కోరడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉదయుగిరి నియేజకవర్గం లోని అన్ని మండలాల నాయుకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఎ డి ఆధ్వర్యంలో ముగిసిన ప్రకృతి వ్యవసాయ శిక్షణ కార్యక్రమాలు.

నెల్లూరు జిల్లా గూడూరు పట్టణం లోని వ్యవసాయశాఖ కార్యాలయం లో సహాయ వ్యవసాయ సంచాలకులు, గూడూరు వారి కార్యాలయం లో వాూ ఽ ఎనాూ లతో పాటు వ్యవసాయ అనుబంధ శాఖలతో సహాయ వ్యవసాయ సంచాలకులు , గూడూరు బి. గోపి నాయక్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసినది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,ప్రకృతి వ్యవసాయమే రాబోయే కాలానికి శరణమని వివరిస్తూ ప్రతి రైతు కూడా ప్రకృతి వ్యవసాయం వైపు అడిగేసి రైతులకు తక్కువ ఖర్చుతో నిరంతరాదాయం చేకూర్చే విధంగా ప్రతి సిబ్బంది కూడా రైతులకు కావలసినటువంటి సహాయ సహకారాలు అందించి ఎక్కువ మంది రైతులని ఎక్కువ విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయం లోకి తీసుకురావాలని సూచించారు.జిల్లా నుండి వచ్చిన ప్రకృతి వ్యవసాయ చీఖీూ మధు ప్రకృతి వ్యవసాయంలోని 9 సర్వత్రిక సూత్రాలు వాటి ఉపయోగాలు ప్రతి రైతు ఈ ప్రకృతి వ్యవసాయ సార్వత్రిక సూత్రాలను ఏ విధంగా పాటించాలి అన్న విషయాలపై పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ప్రకృతి వ్యవసాయంలో బయో ఇన్పుట్స్ ఔటపుట్స్ రిసోర్స్ సెంటర్స్ (దీ=జ) యొక్క ప్రాముఖ్యతను , ఈ దీ=జ సెంటర్ లల్లో రైతులకు కావలసినటువంటి కషాయాలు , ద్రావణాలను అందుబాటులో ఉంచడం జరుగుతుందని ప్రతి రైతు వీటిని వినియోగించుకునేలా చేయాలని వివరించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో నిరంతర ఆదాయం సమకూర్చే విధంగా ఎనీ టైం మనీ (ూవీ), ఏ గ్రేడ్ మోడల్ గురించి ఆ మోడల్ యొక్క ముఖ్య ఉద్దేశం, ఏ మోడల్ ద్వారా రైతులకు ఏ విధంగా నిరంతర ఆదాయం వస్తుంది అన్న విషయాల పైన శిక్షణ ఇవ్వడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి గూడూరు వి. రమేష్ మాట్లాడుతూ, ప్రతి వాూ ఽ ఎనాూ పరిధిలో ఉన్నటువంటి రైతులతోటి ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లాలని రైతులతో ూవీణూ ప్రీ-మాన్ సూన్ డ్రై సోయింగ్ నవధాన్యాల సాగు పద్ధతి ద్వారా భూమిని ఏ విధంగా సారవంతం చేసుకుంటాము పశువులను వ్యవసాయంతో ఎలా అనుసంధానం చేసి రైతులకు నిరంతరం ఆదాయం సమాకుర్చుకోవాలి అనే విషయాల పైన పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ప్రకృతి వ్యవసాయంలో పండించిన మంచి ఆహారాన్ని ప్రతి రైతు తినే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.




# కోటమిట్ట లో దొంగల హల్ చల్..!

**- అర్ధ రాత్రి వరకు యువకులు బైక్ ల సైరా విహారం..!**
**-మరో వైపు మందుబాబు ల ఆగడాలు..!**

**నెల్లూరు సిటీ.. ఏప్రియల్. 28/..** గత కొద్దీ రోజులు సైలెంట్ గా ఉ న్న అసాంఘిక శక్తులు మళ్ళీ హల్ చల్ చేస్తున్నాయి.. నగరం అంత రాత్రి 10-30, సైలెంట్ అయితే కొన్ని ప్రాంతాలలో మాత్రం అర్ధ రాత్రి వరకు దుకాణాలు నడుస్తున్నాయి.దింతో మద్యం సేవించిన మందుబాబులు టిఫిన్ దుకాణాలవద్ద చేరడం నానా హంగామా చేస్తున్నారు... చినబాజారు బార్కస్, కోటమిట్ట ప్రాంతాలో నిత్యం మందుబాబులగొడవలు పెరిగిపోయాయి. నిద్రిస్తున్న మహిళ మెడలో దండ చోరి.. గత రెండు రోజులు క్రితం కోటమిట్ట ఆనం వెంకట రెడ్డి మున్సిపల్ క్వాటర్స్ లో ఒక ఇంట్లో నిద్రిస్తున్న మహిళ మెడలో దండను దొంగతనం చేశారు. ఈ కాలనీ లో రాత్రి కోటమిట్ట మెక్లిన్స్ రోడ్డు కుక్కల గుంట తదితర ప్రాంతాలనుంచి వచ్చి మద్యం సేవించి గొడవలు పడుతూ ఉ ంటారు. అనేక సార్లు కొట్లాటలు జరిగిన విషయం తెలిసిందే..




బయట ప్రాంతల నుంచి కోటమిట్ట సెంటర్ కు రావడం ఎక్కువ అవడం రాత్రి పూట లేని పోనీ సంఘటన లు జరుగుతున్నాయని స్థానికులు అంటున్నరు... అర్ధ రాత్రి వరకు ఏ పనులు ఉంటాయో నెల్లూరు నగరంలో పదిన్న ర తర్వాత కారణం లేకుండా రోడ్ల పై తిరిగితే కఠిన చర్యలు తప్పవని పోలీస్ ఉన్నతాధి కారులు హెచ్చరించి ఉన్నారు.. చాలా చోట్ల పరిస్థితి అలాగే ఉంది.. కానీ కోటమిట్ట, మెక్లిన్స్ రోడ్డు. వాకార్స్ రోడ్డు.చిన్న బజారు,మన్సూర్ నగర్ ప్రాంతాలలో మాత్రం అల్లరి ముకలా కార్యకలాపాలు జోరుగా కొనసాగుతున్నాయి..

# వివేకానంద రోడ్డు పెట్రోల్ బంకు ఎదుట ధర్నా

**నాలుగు రోజులుగా పెట్రోల్ బంకుల వద్ద వాహన దారుల పడిగాపులు**
**కేంద్ర, రాష్ట్ర పాలకులు నిల్వలు ఉన్నాయని బుకాయిస్తున్నారు**
**పెట్రోల్, డీజిల్ అందుబాటులో ఉంచాలి**
**సీపీఐ జిల్లా నాయకులు సీహెచ్. ప్రభాకర్, సీవీఆర్. కుమార్ ధ్వజం**
**వివేకానంద రోడ్డు పెట్రోల్ బంకు ఎదుట ధర్నా**

**గూడూరు న్యూస్ 99 ప్రతినిధి :** దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచేందుకే కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని సీపీఐ నాయకులు ధ్వజమెత్తారు. మంగళవారం వివేకానంద రోడ్డులోని పెట్రోల్ బంకు ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు సీవీఆర్. కుమార్ మాట్లాడుతూ దేశంలో యుద్ధం సాకుతో కృత్రిమ కొరత సృష్టించి పెట్రోల్, డీజిల్ ధరలు పెంచేందుకు చేస్తున్న ప్రయత్నమని ఆరోపించారు. నాలుగు రోజులుగా వాహనాలు పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరుతున్నాయన్నారు. బాడుగలకు వాహనాలు నడిపే డ్రైవర్లు డీజిల్ లభించక పనులు కోల్పోవలసి వస్తోందన్నారు. అలాగే వ్యవసాయ రంగం కూడా కుదేలవుతోందన్నారు. వెంటనే కేంద్ర



రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే తగినంత నిల్వలు పెట్రోల్ బంకుల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు సీవీఆర్. కుమార్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, సహాయ కార్యదర్శి షేక్ జమాలుల్లా, పట్టణ కన్వీనర్ సునీల్ యాదాల, చిల్లకూరు మండల కార్యదర్శి గుండాల రమేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు సయ్యద్ రిజ్వాన్, హనీఫ్, సమద్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరులో 'స్వచ్ఛ రథం' ప్రారంభం

**-శుభ్రత, ఆరోగ్యంపై అవగాహనకు శ్రీకారం: కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి..**

**కావలి విజ్ఞాన్ పత్రిక :** అల్లూరు మండలంలో ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ 'స్వచ్ఛ రథం' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గారు ఘనంగా ప్రారంభించారు. స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద అధికారులు, పార్టీ నాయకులతో కలిసి జెండా ఊపి స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లో శుభ్రత, పారిశుద్ధ్యంపై ప్రజల్లో అవగాహన పెంచడం అత్యంత అవసరమని అన్నారు. "చెత్త ఇవ్వండి – సరుకులు తీసుకెళ్లండి" (తుక్కు ఇవ్వండి – సరుకులు తీసుకెళ్లండి).గ్రామాల్లో తడి, పొడి చెత్తను వేరు చేసి సేకరించడం మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను కొనుగోలు చేయడం.ఈ స్వచ్ఛ రథాలు ప్రతి రోజూ ఒక గ్రామానికి వెళ్లి, ప్రజల నుండి చెత్తను సేకరించి, దానికి బదులుగా నిత్యావసర సరుకులను ఉచితంగా అందిస్తాయి అన్నారు..పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో, రాష్ట్రంలోని ప్రతి మండలానికి ఒక స్వచ్ఛ రథం కేటాయించబడింది. ఈ కార్యక్రమం ద్వారా ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.స్వచ్ఛ రథం ద్వారా ప్రతి గ్రామానికి చేరుకుని చెత్త నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. శుభ్రమైన వాతావరణం ఉంటేనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.స్వచ్ఛ రథం ద్వారా ఇంటింటికీ వెళ్లి చెత్తను సక్రమంగా వేరు చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రజలకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో వ్యర్థాలను సక్రమంగా నిర్వహించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు.అల్లూరు మండల ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉండాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, పారిశుద్ధ్య సేవలు సమర్థవంతంగా అందేలా కృషి చేయాలని సూచించారు.గ్రామాభివృద్ధి అంటే కేవలం రహదారులు, భవనాలు మాత్రమే కాకుండా శుభ్రత, ఆరోగ్యం కూడా సమానంగా ముఖ్యమని ఎమ్మెల్యే వివరించారు. ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ కార్యక్రమాలు విజయవంతమవుతాయని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శు భ్రంగా ఉంచే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొని స్వచ్ఛ రథానికి స్వాగతం పలికారు...



# ఘనంగా కళారత్న అవార్డుల ప్రదానోత్సవం

చదువుతోపాటు కళల్ని ప్రోత్సహించాలని సినీ రచయిత శ్రీరామ్ చౌదరి పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నెల్లూరులోని టౌనుహాలు నందు అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో నృత్య ప్రదర్శనలు, కళారత్న అవార్డు ప్రదానం, సమ్మర్ సంగీతోత్సవం ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మేడిది సుబ్బయ్య ట్రస్టు ఫౌండర్ డాక్టర్ మేడిది వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సంగీతానికి స్పందించని వారు ఉండరు. సంగీతం అనేది మనుషులు ప్రకటించే గొప్ప అంశం. సంగీతానికిని జాతి, కుల, మత, వర్గ, ప్రాంత, దేశ బేధాలు లేకుండా మనుషుల్ని కలిపే శక్తి ఉంటుందని తెలియజేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వాలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కళారత్న అవార్డు గ్రహీతలు డాక్టర్ పి.నారాయణ మూర్తి (హైదరాబాద్), రంగస్థల స్వర బ్రహ్మ జి.రామకృష్ణ (నెల్లూరు), బి.గిరిజలక్ష్మి (సూళ్లూరుపేట), నాట్య మయూరి అపర్ణ (నెల్లూరు) , పందిటి సుబ్బయ్య (నెల్లూరు ), ఎం.వి.ఎన్.ఎస్.దుర్గ (తిరుపతి), సి.హెచ్.రాజా దాసు (దక్కిలి ), నాయబ్ రసూల్ (నెల్లూరు), కె.మస్తానయ్య (చౌటపాలెం) తుమ్మల సీతారామయ్య (యల్లంటి) లను శాలువా, మెడల్, మొమెంటో, ప్రశంసాపత్రం, కిరీట దారణతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో కర్నాటి ఆంజనేయరెడ్డి, డాక్టర్ కె.బాబు అగస్టస్, డాక్టర్ షేక్ ఇంతియాజ్, లక్ష్మీ నారాయణ, బూదాటి రాధాకృష్ణయ్య, మిరియాల వెంకట రమణయ్య, ఎ.ఎం.రత్నం, యనమల నాగేశ్వరరావు, ఎస్.వి.రమేష్ బాబు, షేక్ రియాజ్ బాషా, షేక్ పర్వీన్, అందే శ్రీనివాసులు, బిట్టు సరస్వతి, బలరామయ్య నాయుడు, మురళీమోహన్ రాజు, చీదరాల చెన్నయ్య, రవి గోగులపల్లి, శ్రీకర్ రెడ్డి, వివిధ జిల్లాల నృత్య కళాకారులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా వి ఆర్ స్కూల్ మొదటి సంవత్సరవేడుకలు

**నెల్లూరు సిటీ.. ఏప్రియల్. 28/(విజ్ఞాన్ ప్రతి నిధి )** నెల్లూరు నగరపాలక సంస్థ వి. ఆర్. మున్సిపల్ హైస్కూల్ నందు మొదటి విద్యా సంవత్సరము పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం స్కూల్ నందు ఏర్పాటుచేసిన అభినందన సభకు ముఖ్య అతిథులుగా నగరపాలక సంస్థ గౌరవ మేయర్ సుజాత అశోక్, కమిషనర్ వై.ఓ.నందన్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గౌరవ నగర మేయర్ సుజాత మాట్లాడుతూ వి.ఆర్. మున్సిపల్ హైస్కూల్ మొదటి విద్యా సంవత్సరం సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్. పొంగూరు నారాయణ విలువ కట్టలేని సేవలను చేశారని రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా వి.ఆర్. హైస్కూల్ ప్రైవేటు స్కూల్ కి మించి ఉన్నదని స్కూలు టీచర్లు ఎంతో ప్రాధాన్యతను ఇచ్చి ప్రతి కార్యక్రమములను ఎంతో విజయవంతంగా నిర్వహించటం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. స్కూలు టీచర్లు ఎంతో కష్టపడి పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దడం లో వాళ్ళ పాత్ర ఎంతగానో ఉందని తెలియజేశారు అలాగే పిల్లలను ఎంతగానో విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్న టీచర్లను ఈ సందర్భంగా వారిని సత్కరించడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. అలాగే నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ.నందన్ మాట్లాడుతూ గౌరవ పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మాత్యులు డాక్టర్ పొంగూరు నారాయణ యొక్క ఆశయముల మేరకు ఏర్పాటు చేసినటువంటి వి.ఆర్. మున్సిపల్ హైస్కూల్ దిగ్విజయంగా మొదటి విద్యా సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా గత సంవత్సరం నుంచి పనిచేయుచున్న ప్రీ ప్రైమరీ, ప్రైమరీ, హైస్కూల్ సిబ్బంది గత కొన్ని నెలలుగా ఈ స్కూలు ఎవరు ఊహించని విధంగా తీర్చిదిద్దేందుకు పిల్లలను సరియైన మార్గంలో నడిపించేందుకు నాణ్యతతో కూడిన విద్యను అందించేందుకు టీచర్లు, సిబ్బంది అహర్నిశలు శ్రమించారు. వారి శ్రమకు తగినట్లుగా వారికి గౌరవమైన గుర్తింపు ఇచ్చేందుకు స్కూలు యాజమాన్యం ఈరోజు వారికి అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. నెల్లూరు నగరానికి కాక రాష్ట్రానికి మోడల్ స్కూల్ అని తెలియజేయడంలో ఎటువంటి సందేహం లేదని ఈ స్కూలు నందు నారాయణ గ్రూపు, సచివాలయంలో పనిచేయుచున్న బి.ఎడ్ అర్హత కలిగిన అలాగే స్కూలు ఎడ్యుకేషన్ శాఖ వారి సిబ్బందిని ఇందులో భాగస్వామ్యం చేయడం జరిగింది. నెల్లూరు నగర ముద్దుబిడ్డ గౌరవ మాజీ డిఆర్డిఓ చైర్మన్ డాక్టర్ సతీష్ రెడ్డి వీ.ఆర్. స్కూల్ ని సందర్శించినప్పుడు చాలా సంతోషం వ్యక్తం చేశారని ఆయన ఎంతో గాను మెచ్చుకున్నారని ఈ సందర్భంగా కమిషనర్ తెలియజేశారు. అలాగే ఈ మొదటి విద్యా సంవత్సరం సంవత్సరం ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించుటలో సహకరించిన అందరికీ ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చింతాల వెంకట్రావు అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ వెంకటరమణ అసిస్టెంట్ హెడ్మాస్టర్ లక్ష్మీనారాయణ టీచర్లు గురు ప్రసాద్ జయలక్ష్మి హరిత చంద్రకళ ఎంఈఓ హమీద్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజలకు సేవ చేయడం నా బాధ్యత మాత్రమే కాదు, అది నా కర్తవ్యం” ప్రజా దర్బార్ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే..!

**అల్లూరు టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహణ**

**ప్రజల అర్జీలు స్వీకరించి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని తక్షణ పరిష్కారం..**

**అధికారులతో సమీక్ష సమావేశం -- మండల అభివృద్ధి, పథకాల అమలుపై చర్చ..**

**అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు..**

**సీఎం చంద్రబాబు ఆశీస్సులతో అల్లూరు మండలం అభివృద్ధి దిశగా దూసుకెళ్తుందని ఎమ్మెల్యే వెల్లడి**

**కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి..**




**కావలి (విజ్ఞాన్ రిపోర్టర్) ఏప్రిల్ 28** కావలి నియోజకవర్గం లో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ వేదికగా నిలుస్తుందని, ప్రతి సమస్యకు తాను అండగా ఉంటానని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హామీ ఇచ్చారు.నెల్లూరు జిల్లా,కావలి నియోజకవర్గం అల్లూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ముందుగా ఎమ్మెల్యే అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అల్లూరు మండలంలో అమలవుతున్న అభివృద్ధి పథకాలు, ప్రజలకు అందుతున్న సేవలు, ఇంకా పరిష్కారం కావాల్సిన సమస్యలు, మండల అభివృద్ధి పరిస్థితులపై సమగ్రంగా చర్చించారు...గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల మెరుగుదల, తాగునీరు, రహదారులు, విద్యుత్, వ్యవసాయ అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.అనంతరం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో మండలం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను ఎమ్మెల్యే స్వయంగా స్వీకరించారు. ప్రతి ఒక్కరి సమస్యను ఓర్పుతో విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం కార్యక్రమానికి ప్రత్యేకతగా నిలిచింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “ప్రజలకు సేవ చేయడం నా బాధ్యత మాత్రమే కాదు, అది నా కర్తవ్యం” అని స్పష్టం చేశారు. ఏ సమస్య వచ్చినా ప్రజలు నిస్సంకోచంగా తనను సంప్రదించవచ్చని, ఒక అన్నగా ఎల్లప్పుడూ వారి వెంట ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రజా దర్బార్ వంటి కార్యక్రమాలు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి, వాటిని త్వరితగతిన పరిష్కరించడానికి ఒక సమర్థవంతమైన వేదికగా పనిచేస్తాయని తెలిపారు.అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని,కార్యాలయాలకు వచ్చే ప్రతి సమస్యను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కఠినంగా ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా,వేగవంతంగా సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తుచేశారు.రైతుల సమస్యలపై ప్రత్యేకంగా స్పందించిన ఎమ్మెల్యే, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సాగునీరు, పంటల మద్దతు ధర, రుణాలు, ఇన్పుట్ సబ్సిడీలు వంటి అంశాల్లో ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని తెలిపారు. రైతు బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకెళ్తోందని ఎమ్మెల్యే అన్నారు. ఆయన ఆశీస్సులతో కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని, ముఖ్యంగా అల్లూరు మండలం కూటమి ప్రభుత్వంలో వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. రోడ్లు, తాగునీరు, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయని చెప్పారు.ప్రజల సహకారం ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ వారి సమస్యలకు పరిష్కారం చూపడం తనకు సంతృప్తినిస్తోందని తెలిపారు..ఈ కార్యక్రమంలో అల్లూరు ఎమ్మార్వో లక్ష్మీనారాయణ, ఎంపీడీవో రజనీకాంత్, కమిషనర్ ఉమామహేశ్వరరావు, అన్ని శాఖల అధికారులు,మండల అధ్యక్షులు బండి శ్రీనివాసులురెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ పలగాటి శ్రీనివాసరెడ్డి, అల్లూరు పట్టణ అధ్యక్షులు రామిశెట్టి కృష్ణ చైతన్య, మండల ప్రధాన కార్యదర్శి అంబటి రాజేంద్ర, రాష్ట్ర కమిటీ కార్యదర్శి రేబాల శంకర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు,సామంతుల కిరణ్ కుమార్ రెడ్డి,సాగునీటి సంఘం అధ్యక్షులు మేడ కృష్ణారెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షులు కలికి చంద్రశేఖర్ రెడ్డి,మండల జనసేన అధ్యక్షులు కారుమంచి కార్తీక్ శర్మ,గద్దగుంట ఎంపీటీసీ చెముకుల చంగయ్య,మండల పి ఎ సి ఎస్ అధ్యక్షులు,ఎందటి హరికృష్ణ, మర్రిపోయిన సురేంద్ర,ఊటు శ్రీకాంత్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## బ్రాహ్మణ క్రాక పంచాయితి సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి



జలదంకి మండలం లోని బ్రాహ్మణ క్రాక మేజర్ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల పదవి కాలం ముగిసిన సందర్భంగా వారిని కావలి మాజీ ఎమ్మెల్యే శ్రీ వంటేరు వేణుగోపాల్ రెడ్డి గారు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీ వంటేరు వేణుగోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ మండలంలో మేజర్ పంచాయతీ అయిన బ్రాహ్మణ క్రాక పంచాయితీ ని సర్పంచ్ ఇండ్ల సుధాకర్, ఉప సర్పంచ్ దగుమాటి మాల్యాద్రి రెడ్డి గార్లు ఎంతో అభివృద్ధి చేశారని, అలాగే వార్డు సభ్యులు కూడా వాళ్ల వార్డు పరిధిలో అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ క్రాక మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ ఇండ్ల సుధాకర్, దగుమాటి మాల్యాద్రి రెడ్డి గార్లు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే శ్రీ వంటేరు వేణుగోపాల్ రెడ్డి గారు తన స్వంత నిధులు ఎన్నో వెచ్చించి పంచాయితీ అభివృద్ధి కి కృషి చేశారని వారి సహకారం తో బ్రాహ్మణ క్రాక పంచాయితీ ఎంతో అభివృద్ధి జరిగిందని మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు..

# పేదల సొంతింటి కల సాకారం జగనన్న పుణ్యమే : కాకణి

**నెల్లూరు( విజ్ఞాన్ రిపోర్టర్) ఏప్రిల్ 28** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా,సర్వేపల్లి నియోజకవర్గం,మనుబోలు మండల కేంద్రం సమీపంలోని జగనన్న కాలనీని సందర్శించి, అక్కడ నిర్మించిన ఇళ్లను, లబ్ధిదారుల సౌకర్యాలను పరిశీలించి ,వారితో మమేకమై బాగోగులు అడిగి తెలుసుకున్నహామాజీ మంత్రి వర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు”డా” కాకాణి గోవర్ధన్ రెడ్డి లక్షలాది రూపాయలు విలువైన ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇల్లు నిర్మించి ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మహిళలు జగనన్న పుణ్యాన, బాడుగు ఇళ్ల లో ఉన్న మేము సొంత ఇంటిలో నివసిస్తున్నామని కాకాణి ఎదుట భావోద్వేగానికి గురైన మహిళలు సైడ్ కాలవలు, సిమెంట్ రోడ్లు, లేక ఇబ్బందులు పడుతున్నామని కాకాణి ఎదుట ఆవేదన వ్యక్తం చేసిన జగనన్న కాలనీవాసులు జగనన్న ముఖ్యమంత్రిగా మీరు శాసన సభ్యులు అయివుంటే మాకు అన్ని వసతులు సమకూర్చేవారని, మా జీవితాలు బాగుపడేవని, కాకాణి ముందు ఆవేదన వ్యక్తం చేసిన మహిళలు రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి అయిన వెంటనే జగనన్న కాలనీలలో మిగిలిపోయిన పనులన్నీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన కాకాణి పేదల సొంతింటి కలను సాకారం చేసిన ఘనత జగనన్నదేనన్న కాకాణి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిందన్న కాకాణి పేదల సొంతింటి కలను సాకారం చేయడంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చరిత్ర సృష్టించారన్న కాకాణి చంద్రబాబు మాటలు చెప్పి, అంతా తానే చేశానని క్రెడిట్ చోరీ చేయడం తప్ప, ప్రజలకు చేసింది ఏమీ లేదన్న కాకాణి అధికారం వచ్చి దాదాపు రెండేళ్లు పూర్తవుతున్నా చంద్రబాబు ప్రభుత్వం ఒక్క ఇల్లైనా పూర్తి చేసిందా అని సవాల్ విసిరిన కాకాణి జగన్ మోహన్ రెడ్డి ఇళ్లను కాదు ?ఊళ్లనే నిర్మించాడు మనుబోలులో జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి కళ్లముందు కనిపిస్తోంది జగనన్న లేఅవుట్‌లో దాదాపు 300 ప్లాట్లు ఇచ్చాము, లబ్ధిదారులందరూ దాదాపుగా ఇళ్ల నిర్మాణం ప్రారంభించారు, సుమారు 120 ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకున్నాయి, 40 ఇళ్లు తుది దశకు చేరుకున్నాయి మిగిలిన ఇళ్ళు వివిధ స్థాయిలో పురోగతిలో ఉన్నాయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ,చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక ,ఒక్క కొత్త ఇళ్ళు కూడా నిర్మించకుండానే ,పురోగతిలో ఉన్న ఇళ్లకు బిల్లులు చెల్లించకుండా ఇళ్ల నిర్మాణాలను అర్థాంతరంగా నిలిపివేశాడు,జగనన్న హయాంలో కట్టిన ఇళ్లన్నీ తానే నిర్మించినట్టు, గొప్పలు చెప్పుకోవడం చూసి ,చంద్రబాబు ఇంత దిగజారి



పోయాడా అని ఇళ్ళు నిర్మించుకున్న మహిళలు ఆశ్చర్య పడుతున్నారు జగనన్న కాలనీలలో పర్యటించినప్పుడు లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు, ఇది కదా జగన్మోహన్ రెడ్డి పేదల కోసం చేసిన అభివృద్ధి లబ్ధిదారులు ఇళ్ళకు వెళితే దశాబ్దాలుగా తాము అద్దె ఇళ్లలో ఉంటూ ఎన్నో ఇబ్బందులు పడ్డామని, జగనన్న పుణ్యమా అని ఈరోజు మాకు సొంత స్థలం, ఇల్లు దక్కాయి అని మహిళలు గర్వంగా చెబుతూ, తాము ఇంతకన్నా ఏమి ఆశిస్తామని భావోద్వేగానికి గురవుతున్నారు చంద్రబాబు నాయుడు ఇటీవల నాయుడుపేట పర్యటనలో రెండు లక్షల 50 వేల ఇల్లు నిర్మించానని అసత్యపు మాటలు మాట్లాడాడు 40 ఏళ్ల రాజకీయ అనుభవం, నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా చేశానని చెప్పుకునే చంద్రబాబు, తన హయాంలో ఎక్కడైనా ఒక గ్రామానికి సంబంధించి ఇంత పెద్ద ఎత్తున ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇళ్లు నిర్మించిన దాఖలాలు ఉన్నాయా ?పేదల కష్టాలు తెలిసిన నాయకుడిగా జగన్ మోహన్ రెడ్డి అడిగిన ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి అండగా నిలిచారు చంద్రబాబు తాను నిర్మించని ఇళ్లను నిర్మించినట్టుగా ప్రచారం చేసుకుంటూ, క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నాడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో నిర్మించిన జగనన్న కాలనీలను, పేదల ఇళ్లను చూసి ఓర్వలేక చంద్రమోహన్ రెడ్డి తప్పుడు ప్రచారాలు చేస్తున్నాడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఇళ్ల నిర్మాణాల్లో అవినీతి జరిగిందని అసెంబ్లీలోనూ, నెల్లూరులోనూ ఆరోపణలు చేశాడు , కాంట్రాక్టర్లతో ‘డీల్’ కుదరడంతో నోరు మెదపడం లేదు – సోమిరెడ్డి జగనన్న కాలనీలు పరిశీలిస్తే ఇక్కడ జరిగిన అభివృద్ధి కంటికి కనిపిస్తుంది కూటమి ప్రభుత్వంలో పేదలకు ఒక్క ఇళ్ల ఫ్లాటు ఇవ్వకుండా, జగనన్న హయాంలో ఇచ్చిన కాలనీలలో అభివృద్ధి జరగకుండా అడ్డుకుంటున్నాడు జగన్ మోహన్ రెడ్డి కష్టపడి నిర్మించిన ఇళ్లను తమ ఖాతాలో వేసుకునేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నాడు , అందుకే ఆయన్ను ‘క్రెడిట్ చోర్’ అని పిలుస్తున్నారు మనుబోలు జగనన్న లేఅవుట్‌లో కొన్ని ఇళ్లు పూర్తయ్యాయి,మరికొన్ని స్లాబ్, ప్లాస్టింగ్, బేస్‌మెంట్, మరియు వివిధ దశలో ఉన్నాయి వీటికి నిధులు విడుదల చేయకుండా కూటమి ప్రభుత్వం తాత్సారం చేస్తోంది జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే ఈ కాలనీలకు సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు వస్తాయని ప్రజలు ఆశిస్తున్నారు వంద జన్మలెత్తినా చంద్రబాబు పేదల కోసం ఇలాంటి కాలనీలను నిర్మించలేడు పేదల ఇళ్లలోకి వెళ్లినప్పుడు కలిగే ఆనందం వర్ణనాతీతం. నిజమైన పరిపాలకుడు అంటే జగన్మోహన్ రెడ్డి లాగా పేదల ఆశలు తీర్చేవాడే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని, ముఖ్యంగా పేదల కోసం నిర్మించిన జగనన్న కాలనీల ప్రగతిని కళ్ళు లేని కూటమి నాయకులకు వివరించేందుకు క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టాం గతంలో ఇక్కడి లేఅవుట్‌కు దారి ఇచ్చేందుకు పోలీస్ శాఖ తమకు చెందిన భూమి అని అభ్యంతరం చెప్పింది, నేను మంత్రిగా ఉన్న సమయంలో ఎస్పీ తో మాట్లాడి, ప్రత్యేక చొరవ తీసుకుని దారి ఏర్పాటు చేయించాం ప్రస్తుత కూటమి ప్రభుత్వం జగనన్న కాలనీల్లో కనీసం మట్టి కూడా పోయలేదు,అభివృద్ధిని విస్మరించి కేవలం విమర్శలకే పరిమితమైంది కూటమి నాయకులు కలల ఊహల్లో తేలియాడటం కాదు, క్షేత్రస్థాయికి వచ్చి చూడండి, మేము ఎంత అభివృద్ధి చేశామో అర్థమవుతుంది అధికారంలో లేకపోయినా మహిళలు జగన్ మోహన్ రెడ్డి కి పాలాభిషేకాలు చేస్తున్నారంటే, అది ఆయన పట్ల ఉన్న కృతజ్ఞతా భావం– పేదల ఇళ్ల కల నెరవేర్చిన జగనన్న పాలాభిషేకానికి అర్హుడు ప్రతి మంగళవారం ఒక జగనన్న కాలనీని సందర్శించి, అక్కడ జరిగిన అభివృద్ధిని ప్రజలకు, ప్రతిపక్షాలకు కళ్ళు తెరిపించేలా వివరిస్తాం వచ్చే ఎన్నికల్లో మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రి అయిన వెంటనే, జగనన్న కాలనీలల్లో మిగిలిపోయిన అన్ని పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, మహిళలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అధికారం ఉన్నా, లేకపోయినా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై నిరంతరం పోరాడుతాం

## జగన్మోహన్ రెడ్డిని హత్య చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

- శ్రీగంధం మాఫియా పై వార్తలు రాసినందుకే హత్య
- నిజాలు రాస్తే హత్యలు చేయడం దారుణం
- లోతుగా దర్యాప్తు చేసి హత్య వెనుక ఉన్న వారిని అరెస్ట్ చేయాలి
- జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలి
- హత్య చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు



**అమరావతి, ఏప్రిల్ 28:** చిత్తూరు జిల్లా, వీ కోట ఆంధ్ర జ్యోతి రిపోర్టర్ జగన్మోహన్ రెడ్డిని హత్య చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి జయరాజ్, ఐజేయూ సెక్రటరీ జనరల్ డి సోమసుందర్, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏచూరి శివ, ప్రధాన కార్యదర్శి రామచంద్ర రావు, సామ్నా రాష్ట్ర అధ్యక్షుడు నల్లి ధర్మారావు, ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, ఏపీ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్, ప్రధాన కార్యదర్శి మహేష్ డిమాండ్ చేశారు. మంగళవారం వారు మీడియా తో మాట్లాడారు. చిత్తూరు జిల్లాలో శ్రీగంధం మాఫియా పై జగన్మోహన్ రెడ్డి ఇటీవల వార్తలు రాశారన్నారు. అయితే ఇది జీర్ణించుకోలేని వ్యక్తులే జగన్మోహన్ రెడ్డిని హత్య చేశారన్న అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు. అందుకే ఈ హత్య పై లోతుగా దర్యాప్తు చేయాలని, హత్య చేసిన వారిని, హత్య వెనుక ఉన్న వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. మీడియా స్వేచ కోసం భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు జరగకుండా జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి హత్య కు నిరసిస్తూ.. రాష్ట్ర వ్యాప్త శాంతియుత నిరసనలకు పిలుపునిచ్చారు. జర్నలిస్టులంతా ఆందోళనలో పాల్గొని ఈ హత్యను ముక్తకంఠంతో ఖండించాలని కోరారు.

## సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేసిన కాంట్రాక్టర్ నోటి ప్రసాద్ రెడ్డి

**కావలి (విజ్ఞాన్ రిపోర్టర్ )ఏప్రిల్ 28** కావలి నియోజకవర్గం కావలి పట్టణం నివాసులు కాంట్రాక్టర్ నోటి ప్రసాద్ రెడ్డి – శ్రీలత దంపతుల 8 వ పెళ్లి రోజు సందర్భంగా మరియు వారి కుమార్తె చిన్నారి రేహశ్రీ 5 వ పుట్టినరోజును పురస్కరించుకుని కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో దాతలు నోటి ప్రసాద్ రెడ్డి – శ్రీలత దంపతులు, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి, మస్తాన్ రెడ్డి,సోము చంద్రశేఖర్ రెడ్డి,పాదర్తి.గణేష్, రాంబాబు,సాయి, ఎస్.ఆదిలక్ష్మమ్మ,కోటా. నర్సారెడ్డి మరియు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ తమ యొక్క సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేసిన దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు పెళ్లి రోజు జరుపుకుంటున్న నోటి ప్రసాద్ రెడ్డి – శ్రీలత దంపతులకు హృదయపూర్వక పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉన్నామని,ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆ భగవంతుడు వారికి మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు.అలాగే ఈ రోజు పుట్టినరోజు జరుపుకుంటున్న వారి కుమార్తె చిన్నారి రేహశ్రీ కి కూడా హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉన్నామని,చిన్నారి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు. సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి



మాట్లాడుతూ కాంట్రాక్టర్ నోటి ప్రసాద్ రెడ్డి – శ్రీలత దంపతులు వారి 8 వ వివాహ మహోత్సవం మరియు వారి కుమార్తె రేహశ్రీ 5 వ పుట్టినరోజు సందర్భంగా సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.నోటి ప్రసాద్ రెడ్డి రాబోయే రోజుల్లో అనేక సేవా కార్యక్రమాలు చేసేందుకు ఆ భగవంతుడు వారికి మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఉన్నామని తెలిపారు.ఈ సందర్భంగా వారి దంపతులకు, వారి కుమార్తెకు శుభాకాంక్షలు తెలిపారు

## ఏసీ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఏపీ స్టేట్ హ్యూమన్ రైట్స్ ముస్లిం మైనారిటీ చైర్మన్ షేక్ బాషాను సన్మానించిన వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు



పదవీ బాధ్యత చేపట్టిన సందర్భంగా వాకర్స్ గవర్నర్ రామానాయుడు, ఏసీ స్టేడియం వాకర్స్అసోసియేషన్ అధ్యక్షులు కమ్రుద్దీన్,సీనియర్ న్యాయవాదులు విజయకుమార్ నన్నేసాహెబ్ రాజగోపాల్ యస్దాని టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు షేక్ మదర్ మస్తాన్ వలి నగరంలోని పలు వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా షేక్ బాషా మాట్లాడుతూ కాను పదవి బాధ్యతలు స్వీకరించేందుకు తోడ్పడిన హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జాతీయ చైర్మన్ ప్రసన్న కుమార్ జాతీయ విజయకుమార్ లకు ధన్యవాదాలు తెలిపారు. తనను అభినందించిన ప్రతి ఒక్కరిని పేరుపేరునా ధన్యవాదాలు తెలిపి ముస్లిం మైనారిటీ విద్యా వైద్య, హక్కుల సదుపాయాలు కోసం వక్ఫ్ భూములు అన్యాక్రాంతం కాకుండా సంపద సృష్టికే వినియోగించే విధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయుడు రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు శ్రీ పొంగూరు నారాయణను కోరారు. ఈ విషయమై సమగ్ర నివేదికను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుకి అందిస్తున్నట్లు తెలిపారు.

## అజాతశత్రువు డా.బి. కృష్ణమూర్తి

**-శాఖవరపు వేణుగోపాల్, జిల్లా పి.యం.పి అధ్యక్షులు.**

డాక్టర్ బి.కృష్ణమూర్తి మృత దేహానికి మంగళవారం, చంద్రమౌళి నగర్ లోని ఆయన నివాసం నందు పూలమాల వేసిన అనంతరం సంతాపం తెలియజేస్తూ, డా.కృష్ణమూర్తి ఆజాతశత్రువు అని, మంచితనానికి, మానవత్వానికి, సహాయ గుణానికి నిదర్శనం డా.బి. కృష్ణమూర్తి అని జిల్లా పి.ఎం.పి అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ అన్నారు. ఆదాయంతో సంబంధం లేకుండా ఆత్మీయతతో ప్రజలకు సేవలందించే డాక్టర్ కృష్ణమూర్తి మరణం సమాజానికి తీవ్రమైన లోటుఅని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ నిర్వహించి చరిత్ర సృష్టించిన మహోన్నత వ్యక్తి కృష్ణమూర్తి ఆయన కొనియాడారు. ఉన్నతాధికారులతో, సహచరాధికారులతో, పిఎంపి సభ్యులతో, జర్నలిస్టులతో, వాకర్సు సభ్యులతో ప్రతిఒక్కరితో ఆత్మీయతగా ఉంటూ అందరికి సహాయ, సహకారం అందించిన మహనీయుడు కృష్ణమూర్తి అని పేర్కొన్నారు. ప్రభుత్వ సంబంధం అయినటువంటి అవసరాలకు సంబంధించిన సంతకాలను ఎలాంటి లాభాపేక్ష లేకుండా అందరికీ సంతకంపెట్టే వ్యక్తి అని ఆయన కొనియాడారు. ప్రతి వ్యక్తికి ధైర్యం చెబుతూ వైద్యం చేసే కృష్ణమూర్తి మరణం నెల్లూరు ప్రజలకు తీరనిలోటు అన్నారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే కృష్ణమూర్తి మరణం దిగ్భ్రాంతి కలిగించిందని అన్నారు. ముఖ్యంగా పీఎంపి అసోసియేషన్ తో డాక్టర్ కృష్ణమూర్తికి ఎనలేని అవినాభావ సంబంధం ఉందని, పీఎంపీల వృత్తి పరిరక్షణకు కావలసిన (ఫస్ట్ ఎయిడ్) నూతన వైద్య విధానాలను, సూచనలు, సలహాలు నిత్యం అందించేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య, పీ.హెచ్.పీ జిల్లా గౌరవ అధ్యక్షులు అనుముల జయప్రకాష్, జిల్లా నాయకులు శాఖవరపు వేణుగోపాల్, షేక్ సత్తార్, దేవరకొండ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

Printed by : KomalaguntaNageswararao, D.No.16-256/3,Up Stair,Near Hanuman Temple, Sankaraiah Buildings, Rayaji Street, Nellore,Sri Potti Sriramulu Nellore Dist, ANDHRAPRADESH PIN NO -524001
Published by : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Owned by : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Printed at : Deepakroshan Graphics, Digital & Multicolour Printers, D.No.16-256/3,Up Stair,Near Hanuman Temple, Sankaraiah Buildings, Rayaji Street, Nellore,Sri Potti Sriramulu Nellore Dist, ANDHRAPRADESH PIN NO -524001
Published at : D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Editor : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.